అల్లుడు లాంటి గవర్నర్ మాకొద్దు

రాష్ట్రపతికి మాజీ మంత్రి వీరభద్రరావు లేఖ

అనకాపల్లి :పండక్కి అత్తారింటికి వచ్చి, పుష్టిగా లాగించి వెళ్లే అల్లుడిలా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నరసింహన్ వ్యవహరిస్తున్నారని, అటువంటి గవర్నర్ మాకొద్దని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి లేఖ రాసినట్లు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు. ఈ లేఖలో నూతన గవర్నర్‌ను నియమించాలని కోరినట్లు తెలిపారు. విశాఖ జిల్లా అనకాపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాలపై గవర్నర్ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతి రాష్ట్రానికి ఒక హైకోర్టు ఉండాలని రాజ్యాంగ నిబంధన ఉన్నప్పటికీ దాన్ని అమలు పరచడంలో కేంద్రం చొరవ చూపించకపోవడం దురదృష్టకరమన్నారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులే ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి ప్రకటించడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర సెక్రటేరియట్‌ను హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించడంలో చంద్రబాబు ఎంత శ్రద్ధ తీసుకున్నారో హైకోర్టు అంశంపై అంతే శ్రద్ధ తీసుకోవాలని కోరారు. విభజన చట్టంలోని సెక్షన్(2)లో రాష్ట్రంలో హైకోర్టు ఎక్కడ ఉండాలనే అంశంపై రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉన్నప్పటికీ నేటికీ అది జరగలేదన్నారు. శాశ్వత ప్రతిపాదికన హైకోర్టు రావడంలో జాప్యం జరిగితే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో డివిజన్ బెంచీలు గవర్నర్ అనుమతితో ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ గవర్నర్ దీన్ని పట్టించుకోకపోవడం ఏమాత్రం సమంజసం కాదన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై 14న ధర్నా

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి

అనంతపురం :ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో మహార్యాలీ, ధర్నా నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ కార్యాల యంలో యుటిఎఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశంలో బాబురెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్, మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. పాఠశాలలు, హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

4న కలెక్టరేట్ల ముట్టడి

శ్రీ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్

గుంటూరు:రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 4న అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ తెలిపారు. గుంటూరు లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోం దన్నారు. పెట్టు బడిదారులకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, లక్షల మంది కార్మికులు కనీస వేతనాలు లేక ఇబ్బ ందులు పడుతున్నారని పేర్కొన్నారు. పదేళ్ల కిందటి వేతనాలే నేడూ అమల వుతున్నాయని, పెరిగిన ధరల కనుగుణంగా వాటిని సవరించి పెం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించట్లేదని ఆవే దన వ్యక్తం చేశారు. ఐదేళ్లకోసారి వేతన సవరణ చేయాల్సి ఉన్నా రాష్ట్రంలో 15 నుంచి 20 ఏళ్లుగా వేతనాలు పెంచని పలు రంగాలు న్యాయని విశదీకరి ంచారు. రాష్ట్రం లో 65 షెడ్యూలు పరి శ్రమలు ఉండగా 59 షెడ్యూల్స్‌లో వేతన ఒప్పందాలు ముగిశాయని, వాటి పునరుద్ధరణకు ఎలాంటి చర్యలూ తీసుకోవ ట్లేదని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే కలెక్టరేట్ల ముట్టడిని కార్మికులు జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు.

సైనిక లాంఛనాలతో జవాను అంత్యక్రియలు

రుద్రవరం:కర్నూలు జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రా మంలో జవాను వెంకట కృష్ణ అంత్యక్రియలు సైనిక లాంఛ నాలతో ఆదివారం జరిగాయి. ఈ నెల 7న శ్రీనగర్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకట కృష్ణ గన్‌ను శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు పేలి మృతి చెందినట్లు మిలటరీ అధికారులు పేర్కొన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ప్రత్యేక వాహనం ద్వారా స్వగ్రామం ఆలమూరుకు తరలించారు. ఆయన నివాసం వద్ద ప్రత్యేక సైనికులు జవాను భౌతికకాయాన్ని శవపేటికలో ఉంచి జాతీయజెండా పెట్టి శ్రద్ధాంజలి ఘటించారు. అక్కడి నుంచి శ్మశానం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పలువురు అధికారుల సమక్షంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు సైనికులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. అంత్యక్రియల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ రామస్వామి, అడిషినల్ ఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌డిఓ సుధాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, డిఎస్‌పి ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

దూబచర్లలో ప్రేమికుని హల్‌చల్

నల్లజర్ల: తాను ప్రేమించిన అమ్మాయితోనే వివాహం జరిపించాలని, లేకపోతే పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని ఓ యువకుడు సెల్ టవరెక్కి హల్‌చల్ చేశాడు. ఈ సంఘ టన పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్లలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పిజె.మహేష్ తన ఇంటి సమీపంలో నివాసముంటున్న యువతిని ప్రేమించాడు. ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్న విషయం తెలుసుకుని మహేష్ ఆ యువతికి సంబంధించిన ఫొటోలను ఫేస్‌బుక్‌లో పెట్టాడు. ఈ విష యం యువతి కుటుంబీకులకు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీ సులు మహేష్‌ను పిలిచి మందలించి పంపారు. ఈ నేపథ్యంలో మహేష్ ఆదివారం చేబ్రో లు రోడ్డులోని సెల్‌టవర్ పైకెక్కాడు. తాను ప్రేమించిన యువతితో వివాహం జరిపించాలని మహేష్ పట్టుబట్టాడు. గ్రామ పెద్ద నందమూరి సత్యనారాయణ చొరవతో అనంతపల్లి ఎస్‌ఐ బిఎన్.నాయక్ ఫోన్లో మహేష్‌తో మాట్లాడి పెళ్లి చేసేందుకు ప్రయ త్నిస్తామని చెప్పడంతో కిందకు దిగొచ్చాడు.

గిరిజన చట్టాల అమల్లో పాలకుల నిర్లక్ష్యం

పాడేరు: గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన చట్టాలను అమలు చేయడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకుడు, త్రిపుర ఎంపీ జితేంద్ర చౌదరి విమర్శించారు. గిరిజన సంఘం 6వ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఆదివారం పాడేరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 1/70 భూ బదలాయింపు చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజన ప్రాంతంలోని బాక్సైట్ ఖనిజాన్ని తవ్వడానికి పాలకులు పూనుకుంటున్నారని తెలిపారు.

ఈ చట్టానికి విరుద్ధంగా అరకులోయ, పాడేరు ప్రాంతాల్లో విచ్చలవిడిగా గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిర్మించుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని పేర్కొన్నారు. గిరిజన సబ్‌ప్లాన్ ద్వారా కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయడం లేదన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఏజెన్సీలో నివసిస్తూ గిరిజన ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా బతుకుతున్న కొండ కుమ్మర్లను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. మలేరియా జ్వరాలతో గిరిజనులు మృత్యువాత పడుతున్నారని, వాటిని అరకట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమా ండ్ చేశారు.

నిరుద్యోగులకు నిరాశే!

- కొత్త ఉద్యోగాలు లేవు ఉన్నవాటిలోనూ కోత
- పోటీపడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- సాంకేతిక నిపుణులకూ కష్టకాలం

విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండుసంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు నిరాశే మిగిలింది. కొత్త ఉద్యోగాలు రాకపోగా, అరకొరగా ఉన్న ఉపాధికి సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నైపుణ్య నిరుద్యోగులు

వృత్తి	నిరుద్యోగ శాతం	వృత్తి	నిరుద్యోగ శాతం
ఇంజనీరింగ్ (సివిల్, కంప్యూటర్ మినహాయించి)	25	సివిల్ ఇంజనీరింగ్	11
బ్యూటీషియన్ - హెయిర్ డ్రెస్సింగ్	19	ఆరోగ్యం	11
టెక్స్‌టైల్	17	శిశు సంరక్షణ	10
హోటల్	14	పర్యాటక	5
కార్యాలయ పనులు	14	ప్లంబర్	5
మిషనిస్టులు	14	లెదర్ వర్క్స్	4
ఫిట్టర్	13	డ్రైవింగ్, మోటార్ మెకానిక్	3
వ్యవసాయం	12	ఇతరులు	14

ఆధారం : 2013-14 కార్మికశాఖ సర్వే (ఈ రెండేళ్లలో ఈ శాతం మరింత పెరిగింది)

గండికొడుతున్నాయి. ఈ రెండేళ్ల కాలంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల కోఆర్డినేటర్లు, అశా కో ఆర్డినేటర్ వర్కర్లు, గృహ నిర్మాణశాఖలో అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఇలా 31 వేల మందిని రాష్ట్ర ప్రభుత్వం ఇంటికి పంపింది. కొత్త ఉద్యోగాల ప్రకటనలు ఇంకా ఊరిస్తూనే ఉన్నాయి. డిఎస్సీ 014 పోస్టుల భర్తీయే ఇంకా మిగిలిఉంది. కొత్త డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని చెబుతున్న మాటలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ ఏడాది భారీ సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నా, ఆ మేరకు నియామకాలు చేయడానికి కూడా సర్కారు సిద్ధపడటం లేదు. ఉద్యోగవిరమణ చేస్తున్న వారి సంఖ్యలో మూడవ వంతు భర్తీకి చర్యలు ప్రారంభం కాలేదు. ఎపిపిఎస్‌సి పది వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించినప్పటికీ వాటిలో కూడా పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాలే ఎక్కువగా ఉన్నాయి. ఆ మేరకు కూడా నోటిఫికేషన్ ఇంకా విడుదల కాలేదు. ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టంగా చెప్పలేని స్థితి నెలకొంది. రాష్ట్రంలో 1,43,545 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కమల్‌నాథ్ కమిటీ పేర్కొంది. ఇందులో 64,321 పోస్టులకు చంద్రబాబు ప్రభుత్వం ఎసరుపెట్టి 79,224 పోస్టులకు కుదించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విధానాలు అమలు చేస్తుండటంతో యువత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రెండు సంవత్సరాల క్రితం 1,93,26,000గా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను 1,75,48,000కు కుదించింది. ఇవిగాక కేంద్రం పరిధిలోనే సుమారు 14.59లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక్క రైల్వేలోనే 2.5లక్షల మంది పోస్టులు భర్తీ కోసం ఎదురుచూస్తున్నాయి. న్యాయశాఖలో 80వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

9.6శాతం నిరుద్యోగ యువత

ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోతోంది. దేశంలో 9.6శాతంతో 12కోట్ల మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రతి ఏటా 1.25కోట్ల చదువులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారు. రాష్ట్రంలో 18శాతంతో 90లక్షల మంది యువత ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తోంది.

ప్రతి ఏటా 3.5లక్షల మంది డిగ్రీ పట్టాలు పట్టుకుని బయటకు వస్తున్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లలో నమోదు చేసుకున్నా ఫలితం లేకపోవడంతో నిరు ద్యోగులు అటువైపు చూడటం కూడా మానివేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2013లో సుమారు 10 లక్షల మంది ఎంప్లాయిమెంట్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకు న్నారు. తాజా లెక్కల ప్రకారం వీరి సంఖ్య 8.80లక్షలకు పడిపోయింది.

పోర్టు నోటిఫికేషన్ ఆపండి

- వామపక్షాల డిమాండ్
- లక్ష ఎకరాల సమీకరణకు వ్యతిరేకంగా ఆందోళన

విజయవాడ: మచిలీపట్నం పోర్టు, ఇండస్ట్రియల్ కారిడార్ కోసం లక్ష ఎకరాల భూమిని సమీకరిస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండించాయి. సోమవారం జారీ చేయాలన్న నోటిఫికేషన్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం ఎంబివికెలో వామపక్ష నేతలు సమావేశమయ్యారు. పోర్టు పేరుతో రైతులు, మత్స్యకారులు పేదల ఉపాధిని దెబ్బతీసే రాష్ట్రప్రభుత్వ విధానాన్ని ఖండించిన నాయకులు స్వతంత్రంగా రైతులు, పేదల పక్షాన నిలబడి ఆందోళన చేయాలని నిర్ణయించారు. ఆ ప్రాంత రైతులు, మత్స్యకారులు చేసే ఉద్యమాలకు పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సమావే శంలో పి మధు,వై వెంకటేశ్వరరావు(సిపిఎం), కె రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జెల్లి విల్సన్(సిపిఐ), పి ప్రసాద్, యు వెంకటేశ్వర్లు(సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ), హరినాథ్, సత్యనారాయణ (సిపిఐఎంఎల్ లిబరేషన్), పి రామారావు,(సిపిఐఎంఎల్, న్యూడెమోక్రసీ), పి సుందరరామరాజు, అజీం పాశా, సుభాష్ చంద్రారెడ్డి(ఫార్వర్డ్ బ్లాక్), కిషోర్ (సిపిఐఎంఎల్) పాల్గొన్నారు.

కార్యాలయాలు కళకళ

- నేటి నుంచి వేగం పుంజుకోనున్న పరిపాలన తరలి రానున్న ఉద్యోగులు
- విజయవాడ, గుంటూరుకు నేడు ప్రత్యేక రైలు?
- సచివాలయంలో కొన 'సాగు'తున్న పనులు

గుంటూరు : ప్రభుత్వ రాష్ట్ర కార్యాలయాలు కళకళలాడుతు న్నాయి. సోమవారం నుంచి పరిపాలన (కార్యకలాపాలు) వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యాలయాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పడకపోవడం, ఉద్యోగులకు నివాసం, వసతి దొరకకపోవడంతో గత పది రోజుల్లో పలువురు ఉద్యోగులు తిరిగి హైదరాబాద్ వెళ్లిపోవడంతో కార్యాలయాలు వెలవెలబోయాయి. ఇప్పటికే కొంత మంది ఉద్యోగులు గుంటూరు, విజయవాడ ప్రాంతాల్లో అద్దె ఇళ్లు తీసుకోగా మరికొంత మంది త్వరలో రానున్నారు. వీరి కోసం సోమవారం హైదరాబాద్ నుంచి ఉదయం 5.30 గంటలకు ప్రత్యేక రైలు గుంటూరు మీదుగా విజయవాడ రానుంది. గుంటూరులో ఏర్పాటు చేసిన ముఖ్య అటవీశాఖ ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్) కార్యాలయం సోమవారం నుంచి ప్రారంభం కానుందని అధికారవర్గాలు తెలిపాయి. అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయం త్వరలో వెలగపూడిలో ప్రారంభం అవుతుంది. ఈ శాఖలోని రాష్ట్ర అటవీ సంరక్షణాధికారుల కార్యాల యాలన్నీ స్థానిక రెడ్డిపాలెం రైల్వే గేటు వద్ద ఇటీవల ప్రారంభించారు. ఈ కార్యాలయంలో మొత్తం 120 మంది పనిచేస్తున్నారు. గుంటూరులో ఏర్పాటు చేసిన ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయంలో 80 మంది ఉద్యోగులు విధులు నిర్వహించనున్నారు. గుంటూరులో వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖల కమిషనర్లు, సహకార శాఖ రిజిస్ట్రార్, ఇంటర్ బోర్డు కమిషనర్ తదితర కార్యాలయాలు సోమవారం నుంచి పూర్తి స్థాయిలో పనిచేస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈనెల 15 నుంచి మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనరేట్ ఉద్యోగులు వస్తారని ప్రారంభం రోజునే మంత్రి పీతల సుజాత ప్రకటించారు. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయం భవనాల నిర్మాణం ఇంకా కొనసాగుతోంది.

గతనెల 29న ప్రారంభమైన నాలుగు శాఖలకు చెందిన ఉద్యోగులు సోమవారం వస్తారా? లేదా అనేది స్పష్టం కాలేదు. ఇదిలా ఉండగా వెలగపూడిలో ఇంకా మౌలిక సదుపాయలు పూర్తికాలేదు. ఈనెల 15 నాటికి సచివాలయంలోని ఐదు అంతస్తుల భవనాలను అధికారులకు అప్పగిస్తామని నిర్మాణ సంస్థలు హామీ ఇచ్చినట్లు గతనెల 25న సిఎం చంద్రబాబు వెలగపూడిలో ప్రకటించారు. అయితే పనులింకా కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తవ్వడానికి మరో 20 రోజులు పడుతుందని నిర్మాణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. సచివాలయంలో పూర్తిస్థాయిలో పరిపాలన ప్రారంభం కావడానికి కనీసం నెల పడు తుందని చెబుతున్నారు. ఈనెల 21 నాటికి నాలుగు ఐదు బ్లాక్లులో కింది అంతస్తులో పనులు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెబు తున్నారు. ప్రస్తుతం గుంటూరు, విజయవాడలో ఏర్పాటు చేసిన కమిషనరేట్లు, డైరెక్టరేట్లు కాకుండా ఇంకా 30 వరకూ ఇదే తరహా కార్యాలయాల ఏర్పాటుకు ఆయా శాఖల నుంచి ఆర్థికశాఖకు ప్రతిపాదనలు వెళ్లాయి. అద్దె భవనాలను వెతికి అందుకు సంబం ధించిన వివరాలతో ప్రతిపాదనలు పంపగా ఆర్థిక శాఖ నుంచి ఆమోదం లభించాల్సి ఉంది.

భారి వర్షం

- మరో 48 గంటల్లో విస్తరింపు
- మేఘావృతమైన ఆకాశం
- మూడు రోజులుగా ముసురు
- కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో నిండుకున్న వాగులు, కుంటలు
- ఉప్పొంగుతున్న పెన్‌గంగ, ప్రాణహిత నదులు

రాగల 48 గంటల్లో తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్ష సూచనలున్నట్టు భారత వాతావరణశాఖ, హైదరాబాద్ వాతావరణ కేంద్రాలు ఆదివారం వెల్లడించాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ముసురుతో కూడుకున్న వర్షం పడుతున్నది. మూడు రోజులుగా వాగులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా మీదుగా మహారాష్ట్రలో కూడా భారీ వర్షాలు కురవడంతో వరదలతో పెన్‌గంగ, ప్రాణహిత నదులు ఉప్పొంగుతున్నాయి.

కరీంనగర్ జిల్లా : తూర్పు ప్రాంతం మహదేవపూర్ మండలంలో ఎడతెరపి లేని వర్షంతో పెద్దంపేట, పంకెన తీగల, సర్వాయిపేట రాళ్ల వాగులు పొంగిపొర్లుతున్నాయి. మండల కేంద్రం నుండి పలిమెల, చామనపల్లి, సర్వాయిపేట, దమ్మూరు, బూరుగుగూడెం, నీలంపల్లి, కుంచంపల్లి, ముకునూరు గ్రామాలతో పాటు 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాళేశ్వరం వద్ద వరద నీరు పెరిగింది. పుష్కర ఘాట్ల వరకూ నీరు వచ్చి చేరింది. మహాముత్తారం మండలం యామన్‌పల్లి పెద్దవాగులో వర్షపు నీరు వచ్చిచేరింది. పెద్దపల్లి పట్టణ శివారులోని ఎల్లమ్మ చెరువులో సగానికి పైగా నీరు చేరింది. ముసురుతో సింగరేణి ఆర్‌జి-3లోని ఓసీపీ-1,2లలో ఉత్పత్తి నిలిచిపోయింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బోగశ్రీమతికి చెందిన మట్టి ఇల్లు గోడలు నాని కూలిపోయాయి.

నిజామాబాద్ : జిల్లా వ్యాప్తంగా ఆదివార 19.2 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. మోర్తాడ్ మండలంలో సిరికొండలో అత్యధికంగా 74.0 మి.మి వర్షం కురిసింది. మిగతా మండలాల్లో 27.2మి.మికు మించలేదు. కుంటలు, చెరువుల్లోకి నీరువచ్చింది. మినహా మిగతా మధ్యతరహ ప్రాజెక్టుల్లో ఆశించిన స్థాయిలో వరద రాలేదు.

ఆదిలాబాద్ : జిల్లా వ్యాప్తంగా 360.6 మి.మీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో సగటున 69.4 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. బెజ్జూర్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాల, రెబ్బన, దెహెగాం.నెన్నెల, వేమనపల్లి, తిర్యాణి మండలాల్లోనూ భారీ వర్షం కురిసింది.

రాకపోకలకు అంతరాయం

బెజ్జూర్ మండలంలో తీగల ఒర్రె తెగడంతో కాగజ్‌నగర్ నుండి బెజ్జూర్ మండలాలకు రావాల్సిన వాహనాలు నిలిచిపోయాయి. 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మంచిర్యాల మండలంలోని రాళ్ల వాగు ఉప్పొంగి పాత మంచిర్యాల వంతెనపై వరద నీరు ప్రవహిస్తోంది. నస్పూర్ సమీపంలోని తోళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. కాసిపేట మండలంలోని సల్పలవాగు ఉప్పొంగడంతో చింతగూడ, గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. సిర్పూర్(టి) మండలంలోని వెంకట్రావ్‌పేట, తాటిచెట్టు ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగజ్‌నగర్ నుండి దహెగాం వెళ్లే మార్గంలో ఎర్రవాగు, నల్లవాగులు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రోడ్డుపై నుండి వరద నీరు పారుతోంది. దీంతో రోజంతా రాకపోకలు నిలిచిపోయాయి. భీమిని మండలంలో కర్జుపల్లి వాగు ఉప్పొండంతో అటువైపు ఉన్న 3 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చిటులపల్లి రోడ్డు తెగిపోయింది. దీని వల్ల మండల కేంద్రానికి వచ్చే దారిలో తాత్కాలిక వంతెన తెగిపోవడంతో 8 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శిథిలావ్యస్థలో ఉన్న పాఠశాల భవనం కూలిపోయింది. కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. వేమనపల్లి మండలంలో భారీ వర్షాలతో పక్కనే ఉన్న ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఏడు గ్రామాలకు చెందిన 200 ఎకరాల పత్తిపంట నీట మునిగింది. మండలంలోని గొర్లపల్లి వాగుపై ఉన్న తాత్కాలిక వంతెన తెగిపోయింది. కోటపల్లి, వేమనపల్లి మండలాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రెండు మండలాలకు చెందిన సుమారు 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నాలుగు ఓపెన్‌కాస్టుల్లో మొత్తం 14 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

హాస్టళ్ల మూసివేతను విరమించుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

విజయనగరం : దళిత, పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించేందుకు తోడ్పడుతున్న సంక్షేమ వసతి గృహాల మూసివేతను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము డిమాండ్ చేశారు. విజయనగరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనంలో ఆయన మాట్లాడారు. 50 మంది కంటే తక్కువమంది విద్యార్థులున్నారనే నెపంతో 181 బిసి హాస్టళ్లను, 81 ఎస్‌సి హాస్టళ్లను మూసివేయడం దారుణమన్నారు.

MSEI METROPOLITAN STOCK EXCHANGE OF INDIA LIMITED
THE EXCHANGE FOR A CHANGING INDIA
METROPOLITAN STOCK EXCHANGE OF INDIA LTD.
4th Floor, Vibgyor Towers, Plot No.C - 62, Opp. Trident Hotel, Bandra Kurla Complex, Bandra East, Mumbai – 400098. CIN - U65999MH2008PLC185856
PUBLIC NOTICE
Notice is hereby given that Basan Equity Broking Ltd. member of Metropolitan Stock Exchange of India Ltd. ("Exchange") having registered office at 15-8-1/2/3, 2nd Floor, Siddiamber Bazar, Hyderabad - 500012 and SEBI Registration no. INE261296436, INB261296439 & INF261296439 has applied for resignation/surrender of their Trading Membership in the Currency Derivatives, Equity Cash and Equity Derivatives Segments.
Any client/ constituent/member/investor having any claim / dispute /grievance with/against Basan Equity Broking Ltd., arising out of trades executed in the Currency Derivatives, Equity Cash and Equity Derivatives Segments of the Exchange are advised to furnish details of his/their claim in writing to the Arbitration & Investor Grievance Department of the Exchange at the Registered Office address indicated above, within 60 days from the date of this notification; enclosing therewith all supporting documents. No such claims / dispute / grievances filed beyond the said period will be entertained by the Exchange. The complaints filed against the above trading member will be dealt with in accordance with the Rules, Bye-laws and Regulations of the Exchange/ Metropolitan Clearing Corporation of India Ltd.
The complaint form can be downloaded from www.msei.in>Investors> ComplaintFormat or maybe obtained from the Exchange office at Mumbai and also at the Regional Offices.
For Metropolitan Stock Exchange of India Ltd.
(formerly known as MCX Stock Exchange Ltd.)
Sd/-
Place: Mumbai, Date: 11/07/2016 Authorised Signatory

GATI
రిజిస్టర్డు & కార్పొరేట్ ఆఫీస్: ప్లాట్ నం.20, సర్వే నం.12, కొత్తగూడ, కొండాపూర్,హైదరాబాద్-500084.
www.gati.com | investor.services@gati.com | CIN: L63011TG1995PLC020121
Ph.: (040) 71204284; Fax: (040) 23112318
21వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారము మరియు పుస్తకం ముగింపు తేదీల ప్రకటన
ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, 21వ ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు హోటల్ రాడిసన్ బ్లూ ప్లాజా, 8-2-409, రోడ్ నం.6, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034 వద్ద గురువారం 04 ఆగష్టు, 2016న ఉ.10.00గం.లకు కంపెనీ యొక్క 21వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును.
ఆర్థిక సంవత్సరం 2015-16 కొరకు వార్షిక రిపోర్టు మరియు 21వ ఏజిఎం యొక్క నోటీసును సభ్యులందరికీ పంపబడినది. కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 91 మరియు సెక్యూరిటీస్ & ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42ను అనుసరించి, కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ఏజిఎం మరియు డివిడెండ్ నిమిత్తం 28 జులై, 2016 నుండి 04 ఆగష్టు, 2016 (రెండు రోజులతో సహా) మూసియుండును. కటాఫ్ తేదీ అనగా.,28 జులై, 2016 నాటికి సభ్యుల రిజిస్టర్‌పై పేరుగల వాటాదారులకు డివిడెండ్ చెల్లించబడును.
కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 108 అనుసరించి, సవరించినట్లుగా ("ది రూల్స్") మరియు సెక్యూరిటీస్ & ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 ప్రకారము, ఎలక్ట్రానిక్ విధానము ("ఇ-ఓటింగ్") ద్వారా 21వ ఏజిఎం వద్ద సభ్యులు వారి ఓటు హక్కును వినియోగించుటకు కంపెనీ ఏర్పాటు చేసింది మరియు మెసర్స్ కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్ ("కార్వీ") ద్వారా కల్పించినట్లు ఇ-ఓటింగ్ సర్వీసులు ద్వారా వ్యాపార నిర్వహణ జరుగును.
ఎ. ఇ-ఓటింగ్ యొక్క ప్రారంభ తేదీ మరియు సమయం :శనివారం, 30 జులై, 2016 ఉ.9.00 గం.లు(భా.కా.ప్ర)
బి. ఇ-ఓటింగ్ ముగింపు తేదీ మరియు సమయం: బుధవారం, 3 ఆగష్టు, 2016 సా.5.00 గం.లు(భా.కా.ప్ర)
సి. ఏజిఎంలో ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటు అర్హత నిర్ణయించుటకు కటాఫ్ తేదీ: గురువారం, 28 జులై, 2016
డి. కటాఫ్ తేదీ అనగా., గురువారం 28 జులై, 2016 నాటికి వాటాలు కలిగియుండి మరియు సమావేశపు నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యునిగా మారిన ఎవరైనా వ్యక్తి, investors.sevices@gati.comకు కాపీతో evoting@karvy.comకు డిపి ఐడి మరియు క్లైంట్ ఐడి/ఫోలియో నం. తెలియజేస్తూ ఇ-మెయిల్ పంపుటద్వారా ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, ఇ-ఓటింగ్ కొరకు మెసర్స్ కార్వీతో ఒకవేళ మీరు ఇదివరకు నమోదుచేసి ఉంటే, మీ ఓటు హక్కును వినియోగించుటకు మీ ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును.
ఇ. 03 ఆగష్టు, 2016న సా.5.00గం.ల తరువాత ఇ-ఓటింగ్‌కు అనుమతించబడదు.
ఎఫ్. బ్యాలెట్ పేపర్ (పోల్) ద్వారా ఓటింగ్ సదుపాయాన్ని ఏజిఎం వద్ద కూడా అందుబాటులో ఉంటుంది. సమావేశానికి హాజరగు సభ్యులు, ఇ-ఓటింగ్ ద్వారా ఇదివరకు వారి ఓటును వినియోగించుకోనివారు, సమావేశంలో వారి హక్కును వినియోగించుకోవచ్చును.
జి. ఇ-ఓటింగ్ ద్వారా వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్న సభ్యులు కూడాను సమావేశానికి హాజరు కావచ్చును, కాని ఏజిఎం వద్ద మళ్ళీ ఓటింగ్‌కు అనుమతించబడరు.
హెచ్. ఎవరైనా వ్యక్తి, కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో రికార్డుకాబడిన పేరుగల వారు మాత్రమే, ఏజిఎం వద్ద ఓటింగ్‌కు అలాగే ఓటింగ్ సదుపాయాన్ని పొందు హక్కు కలిగియుందురు.
ఐ. 21వ ఏజిఎం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gati.com మరియు మెసర్స్ కార్వీ వెబ్‌సైట్ అనగా http://evoting.karvy.com పై కూడా అందుబాటులో ఉండును.
జె. ఏవేని విచారణల విషయంలో, సభ్యులు తరచుగా అడిగిన ప్రశ్నలు (FAQs) పరిచూసుకోవచ్చును మరియు 'ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్' మెసర్స్ కార్వీ వెబ్‌సైట్ అనగా https://evoting@karvy.com యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద లభించును లేదా మెసర్స్ కార్వీ టోల్ ఫ్రీ నం: 1800-34-54-001పై సంప్రదించండి లేదా శ్రీ. శ్రీధర్ బాలమురళి, డిప్యూటీ మేనేజర్, కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్, కార్వీ సెలెనీయం టవర్ బి, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగుడ, హైదరాబాద్-500032, ఇమేయిల్ ఐడి: evoting@karvy.com, టెలి నం: 040-6716 1563 వారిని సంప్రదించవచ్చును.
for GATI LIMITED
సంజీవ్ జైన్
డైరెక్టర్-ఫైనాన్స్
DIN: 05325926
ప్రదేశం: హైదరాబాద్
తేది: 09.07.2016

TCI FINANCE LTD.
money matters
రిజిస్టర్డు & కార్పొరేట్ ఆఫీస్: ప్లాట్ నం.20, సర్వే నం.12, కొత్తగూడ, కొండాపూర్,హైదరాబాద్-500084, తెలంగాణ, ఇండియా.
Ph.: (040) 71204284; Fax: (040) 23112316
www.tcifli.in | investor_tcif@gati.com | CIN: L65910TG1973PLC031293
42వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారము మరియు పుస్తకం ముగింపు తేదీల ప్రకటన
ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, 42వ ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు ప్లాట్ నం.20, సర్వే నం.12, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడ, కొండాపూర్, హైదరాబాద్-500084 వద్ద శుక్రవారం 05 ఆగష్టు, 2016న ఉ.11.00గం.లకు కంపెనీ యొక్క 42వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును.
ఆర్థిక సంవత్సరం 2015-16 కొరకు వార్షిక రిపోర్టు మరియు 42వ ఏజిఎం యొక్క నోటీసును సభ్యులందరికీ పంపబడినది. కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 91 మరియు సెక్యూరిటీస్ & ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42ను అనుసరించి, కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ఏజిఎం నిమిత్తం 29 జులై, 2016 నుండి 05 ఆగష్టు, 2016 (రెండు రోజులతో సహా) మూసియుండును.
కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క విభాగము 108 అనుసరించి, సవరించినట్లుగా ("ది రూల్స్") మరియు సెక్యూరిటీస్ & ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 ప్రకారము, ఎలక్ట్రానిక్ విధానము ("ఇ-ఓటింగ్") ద్వారా 42వ ఏజిఎం వద్ద సభ్యులు వారి ఓటు హక్కును వినియోగించుటకు కంపెనీ ఏర్పాటు చేసింది మరియు మెసర్స్ కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్ ("కార్వీ") ద్వారా కల్పించినట్లు ఇ-ఓటింగ్ సర్వీసులు ద్వారా వ్యాపార నిర్వహణ జరుగును.
ఎ. ఇ-ఓటింగ్ యొక్క ప్రారంభ తేదీ మరియు సమయం : శనివారం, 30 జులై, 2016 ఉ.9.00 గం.(భా.కా.ప్ర)లు
బి. ఇ-ఓటింగ్ ముగింపు తేదీ మరియు సమయం: గురువారం, 04 ఆగష్టు, 2016 సా.5.00 గం.(భా.కా.ప్ర) లు
సి. ఏజిఎంలో ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటు అర్హత నిర్ణయించుటకు కటాఫ్ తేదీ: శుక్రవారం, 29 జులై, 2016
డి. కటాఫ్ తేదీ అనగా., గురువారం 29 జులై, 2016 నాటికి వాటాలు కలిగియుండి మరియు సమావేశపు నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యునిగా మారిన ఎవరైనా వ్యక్తి, investors_tcif@gati.comకు కాపీతో evoting@karvy.comకు డిపి ఐడి మరియు క్లైంట్ ఐడి/ఫోలియో నం. తెలియజేస్తూ ఇ-మేయిల్ పంపుటద్వారా ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, ఇ-ఓటింగ్ కొరకు మెసర్స్ కార్వీతో ఒకవేళ మీరు ఇదివరకు నమోదుచేసి ఉంటే, మీ ఓటు హక్కును వినియోగించుటకు మీ ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును.
ఇ. 04 ఆగష్టు, 2016న సా.5.00గం.ల తరువాత ఇ-ఓటింగ్‌కు అనుమతించబడదు.
ఎఫ్. బ్యాలెట్ పేపర్ (పోల్) ద్వారా ఓటింగ్ సదుపాయాన్ని ఏజిఎం వద్ద కూడా అందుబాటులో ఉంటుంది. సమావేశానికి హాజరగు సభ్యులు, ఇ-ఓటింగ్ ద్వారా ఇదివరకు వారి ఓటును వినియోగించుకోనివారు, సమావేశంలో వారి హక్కును వినియోగించుకోవచ్చును.
జి. ఇ-ఓటింగ్ ద్వారా వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్న సభ్యులు కూడాను సమావేశానికి హాజరు కావచ్చును, కాని ఏజిఎం వద్ద మళ్ళీ ఓటింగ్‌కు అనుమతించబడరు.
హెచ్. ఎవరైనా వ్యక్తి, కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో రికార్డుకాబడిన పేరుగల వారు మాత్రమే, ఏజిఎం వద్ద ఓటింగ్‌కు అలాగే ఓటింగ్ సదుపాయాన్ని పొందు హక్కు కలిగియుందురు.
ఐ. 42వ ఏజిఎం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcifl.in మరియు మెసర్స్ కార్వీ వెబ్‌సైట్ అనగా http://evoting@karvy.com పై కూడా అందుబాటులో ఉండును.
జె. ఏవేని విచారణల విషయంలో, సభ్యులు తరచుగా అడిగిన ప్రశ్నలు (FAQs) పరిచూసుకోవచ్చును మరియు 'ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్' మెసర్స్ కార్వీ వెబ్‌సైట్ అనగా https://evoting@karvy.com యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద లభించును లేదా మెసర్స్ కార్వీ టోల్ ఫ్రీ నం: 1800-34-54-001పై సంప్రదించండి లేదా శ్రీ. శ్రీధర్ బాలమురళి, డిప్యూటీ మేనేజర్, కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్, కార్వీ సెలెనీయం టవర్ బి, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగుడ, హైదరాబాద్-500032, ఇమేయిల్ ఐడి: evoting@karvy.com, టెలి నం: 040-6716 1563 వారిని సంప్రదించవచ్చును.
for TCI FINANCE LIMITED
లక్ష్మి శర్మ
(కంపెనీ సెక్రటరీ)
M.No.: A32617
ప్రదేశం: హైదరాబాద్
తేది: 08.07.2016